


నల్లగొండ
సత్యనిష్ఠ
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

22 మంగళవారం సెప్టెంబర్ 2026 పేజీలు: 3


# అప్పు అడిగితే అక్రమ కేసులతో వేధింపులు

- **పోలీసులపై విచారణకు ఎస్పీకి ఫిర్యాదు**



**నల్లగొండ, సెప్టెంబర్ 21 ( సత్య నిష్ఠ)**
అప్పుగా ఇచ్చిన రూ.5 లక్షలు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడంతో పాటు, తనపై అక్రమ కేసులు నమోదు చేసి వేధిస్తున్నారని మిర్యాలగూడ మండలం లావుడితండకు చెందిన పానుగోతు బుజ్జి జిల్లా ఎస్పీకి సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. తనను, కుటుంబ సభ్యులను బెదిరిస్తున్న వారితో పాటు పక్షపాతంగా వ్యవహరించారని ఆరోపిస్తున్న పోలీసు సిబ్బందిపై విచారణ జరిపించాలని కోరారు. చింతలతండకు చెందిన రమావత్ హనుమ అత్యవసర అవసరాల కోసం 2025 జూన్ 14న రూ.5 లక్షలు అప్పుగా తీసుకున్నారని, మూడు నెలల్లో తిరిగి చెల్లిస్తానని చెప్పినా ఇప్పటివరకు ఇవ్వలేదని బుజ్జి తెలిపారు. డబ్బులు అడిగిన సమయంలో తనను దుర్భాషలాడుతూ చంపుతామని బెదిరించారని ఆరోపించారు. ఈ విషయంపై మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది పక్షపాతంగా వ్యవహరించి తమపైనే కేసు నమోదు చేశారని, కేసు విషయంలో తనను, కుటుంబ సభ్యులను బెదిరిస్తున్నారని ఆమె ఆరోపించారు. రమావత్ హనుమ, లక్ష్మి తదితరులతో పాటు ఎస్ఐ ఎం.లక్ష్మయ్య, ఏఎస్ఐ రాములు నాయక్, అసిస్టెంట్ రైటర్ సైదాల పాత్రపై సమగ్ర విచారణ జరిపి, తనకు రావాల్సిన రూ.5 లక్షలు ఇప్పించి న్యాయం చేయాలని ఎస్పీని కోరారు.

# శంషాబాద్-చెన్నై ప్రతిపాదిత బుల్లెట్ రైలు మార్గాన్ని సూర్యాపేట-కోదాడ మీదుగా ఏర్పాటు చేయాలి



**కోదాడ – సెప్టెంబర్ 21 (సత్యనిష్ఠ)** శంషాబాద్ నుండి చెన్నై వరకు ప్రతిపాదిత బుల్లెట్ రైలు మార్గాన్ని సూర్యాపేట, కోదాడ మీదుగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఈరోజు కోదాడ పట్టణం లోని రంగా దియేటర్ వద్ద బుల్లెట్ రైలు మరియు రైలు కారిడార్ సాధన సమితి ఆధ్వర్యం లో సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సాధన సమితి నాయకులు మాట్లాడుతూ.. హైదరాబాద్ – చెన్నై మధ్య ప్రతిపాదిత బుల్లెట్ రైలు కారిడార్ అత్యంత ప్రాధాన్యత కలిగినదని, దీనిని సూర్యాపేట కోదాడ మీదుగా ఏర్పాటు చేస్తే ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజల కు ఎంతో ప్రయోజన కరంగా ఉంటుందని తెలిపారు. కోదాడ, సూర్యాపేట ప్రాంతాలు విజయవాడ – హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న ముఖ్య మైన వాణిజ్య కేంద్రాల ని, ఇక్కడి నుండి వేలాది మంది ప్రజలు వ్యాపార, విద్య, వైద్య అవసరాల నిమిత్తం హైదరాబాద్, విజయవాడ, చెన్నై వెళు ్తంటారని పేర్కొన్నారు. ఈ మార్గం లో బుల్లెట్ రైలు వస్తే ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధి తో పాటు పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రతి పాదనను పరిశీలించి బుల్లెట్ రైలు మార్గాన్ని సూర్యాపేట – కోదాడ మీదుగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసు కోవాలని కోరుతూ సంతకాల సేకరణ చేపట్టామని, ఈ సంతకాలను ప్రధానమంత్రి, రైల్వే మంత్రి, ముఖ్యమంత్రి కి పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి కన్వీనర్ కనగాల నారాయణ, పాలూరి సత్యనారాయణ, చింతా బాబు మాదిగ, బి నాగరాజు, కే నాగేశ్వరరావు, త్రిపుర శెట్టి రాజు, పోలిశెట్టి కృష్ణయ్య, ఇరుకుళ్ళ చెన్నకేశవరావు, పసుపులేటి రామారావు ,నూనె సులోచన, ప్రసాద్ , సలికంటే రామారావు, దేవరశెట్టి బ్రహ్మయ్య, పంది తిరపయ్య, సైదా నాయక్, నాగేంద్ర చారి, ఏపూరి సత్యరాజు, ఓరుగంటి పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బిజెపి ,సిపిఎం, టిడిపి, కాంగ్రెస్, బిఆర్ఎస్, జనసేన, ఎమ్మార్పీఎస్, ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం పార్టీల ప్రతి నిధులు మరియు పట్టణంలోని హమాలీల సంఘం సంఘం వారు యాదవ సంఘం వారు తదితర కుల సంఘాల వారు పాల్గొనడం జరిగింది. ప్రజా సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సంతకాలు చేశారు.

# పైడిమర్రి నారాయణరావును సత్కరించిన యాదవ సంఘం

- **పైడిమర్రి నారాయణరావు ఎన్నిక హర్షణీయం**
- **32వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాదాల ఉపేందర్ యాదవ్**



**కోదాడ, సెప్టెంబర్ 21 ( సత్య నిష్ఠ)**కోదాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన పైడిమర్రి నారాయణరావును పట్టణ యాదవ సంఘం నాయకులు సోమవారం ఘనంగా సన్మానిం చారు. కోదాడ పట్టణంలోని నారాయణరావు నివాస ంలో శాలువా కప్పి, పూలమాలలతో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వ్యాపార, సామాజిక రంగాల్లో సేవలు అందిస్తున్న నారాయణరావు ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం హర్షణీయమన్నారు. ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి, అలాగే సంఘాల మధ్య సోదరభావాన్ని పెంపొందించడానికి ఆయన నాయకత్వం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 32వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాదాల ఉపేందర్ యాదవ్, యారా శ్రీనివాస్ బ్రదర్స్, చింతల ఉపేందర్, సతీష్, నాగలింగం, మణికంఠ, కేశవ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రూట్ లస్సీ కేంద్రాన్ని ప్రారంభించుకోవడం అభినందనీయం



- **మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి**

**నల్లగొండ, సెప్టెంబర్ 21 (సత్యనిష్ఠ)**
నల్లగొండ పట్టణంలో వర్తక, వాణిజ్య, వ్యాపార రంగాల అభివృద్ధికి మంత్రి సహకారంతో కృషి చేస్తున్నామని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం దేవరకొండ రోడ్డులో ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన నూతన ఫ్రూట్ లస్సీ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ లస్సీతో పాటు వివిధ రకాల ఐస్‌క్రీమ్‌లు, రుచికరమైన బటర్‌మిల్క్ తదితర పానీయాలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. పట్టణంలో కొత్త వ్యాపార సంస్థలు ఏర్పాటై ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు వాణిజ్య కార్యకలాపాలు విస్తరించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, కార్పొరేటర్లు వజ్జ సంతోషిని రమేష్, అల్లి సుభాష్, పున్న గణేష్, భవాని గణేష్, లయన్స్ క్లబ్ గవర్నర్ సంతోష్ కోడె, పట్టణ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, ఎర్రబోతు అశోక్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, గట్టుపల్లి రవీందర్‌రెడ్డి, 9వ వార్డు అధ్యక్షుడు పిల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయికి ఎంపికైన గురుకుల బాలికలు



**కోదాడ - సెప్టెంబర్ 21 (సత్యనిష్ట)** కోదాడ నియోజక వర్గ స్థాయి ఎస్‌జిఎఫ్ఐ క్రీడలు సోమవారం మునగాల మండల కేంద్రంలో నిర్వ హించారు. 8 మండలాలకు చెందిన క్రీడాకా రులు వివిధ పోటీల్లో పాల్గొన్నారు. నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల బాలికలు పలు క్రీడల్లో ప్రతిభ ను చాటి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అండర్ 17 విభాగం లో కబడ్డీ పోటీలో బాలికలు ద్వితీయ బహుమతిని గెలుచు కున్నారు. షారోని పుష్ప, అవంతిక అండర్ 17 విభాగంలో జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అండర్ 14 విభాగం లో విగ్నేశ్వరి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయికి ఎంపికైన బాలికల ను నిర్వాహకులు అభి నందించారు. అదే విధంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతల పాటి వాణి ఉపాధ్యాయు లు విజేత లను అభినందించారు. మరిన్ని విజయాలను సాధించాల ని రాష్ట్ర, జాతీయ స్థాయి కి ఎదగాలని ఆకాంక్షించారు. బాలికలు క్రీడల్లో రాణించేందు కు కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్ సుశీల ను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలి.



**కోదాడ - సెప్టెంబర్ 21 (సత్యనిష్ట)** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజక వర్గం లోని నడిగూడెం మండలం కాగిత రామచంద్ర పురంలోని బస్టాండ్ సెంటర్లో యువకుల ఆధ్వర్యం లో నిర్వ హిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించి కాంగ్రెస్ నాయ కుడు మేకపోతుల ప్రభాకర్ మాట్లాడారు. వినాయకుని ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండటం వల్ల మానసిక ప్రశాంత త లభిస్తుందన్నారు. సమాజం లో మంచి విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటిడబ్ల్యూవో కృష్ణ మోహన్‌లపై వెంటనే సస్పెన్షన్ వేటు వేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలి

- **ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్**

**విఆర్ పురం-సత్య నిష్ఠ**

పోలవరం జిల్లా అమరావతి అడ్డతీగల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో వరుసగా వెలుగుచూస్తున్న మైనర్ బాలికల గర్భధారణ ఘటనల్లో కేవలం కిందిస్థాయి పాఠశాల సిబ్బందిని సస్పెండ్ చేసి ఉన్నతాధికారులు తప్పుకోవాలని చూడటం ముమ్మాటికీ కంటితుడుపు చర్యేనని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దారుణమైన ఘటనలకు పర్యవేక్షణ లోపమే ప్రధాన కారణమని, ఇందుకు బాధ్యులైన రంపచోడవరం ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ ఎం.రుక్మాంగదయ్య, అడ్డతీగల ఏటీడబ్ల్యూవో కృష్ణ మోహన్‌లపై వెంటనే సస్పెన్షన్ వేటు వేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ అమరావతి సచివాలయంలోని గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయంలో సోమవారం సెప్టెంబర్ 21 అధికారికంగా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కుంజ శ్రీను మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలల్లో మైనర్ బాలికలపై వరుసగా లైంగిక దాడులు జరుగుతున్నా పర్యవేక్షణ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పాఠశాలలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాల్సిన అడ్డతీగల ఏటీడబ్ల్యూవో కృష్ణమోహన్ తన బాధ్యతలను పూర్తిగా విస్మరించడం వల్లనే పాఠశాలల్లో కుక్ వంటి వారు ఇష్టారాజ్యంగా అక్రమాలకు పాల్పడగలిగారని ఆరోపించారు. మరోవైపు, రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం. రుక్మాంగదయ్య క్షేత్రస్థాయి నిజాలను వెలికితీయకుండా, బాధితుల కుటుంబాలపైనే నిందలు వేస్తూ ఉన్నతాధికారులను మరియు



పాఠశాల యాజమాన్యాన్ని కాపాడేందుకు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. విధుల్లో తీవ్ర అలసత్వం వహించిన డిడి రుక్మాంగదయ్య, ఏటీడబ్ల్యూవో కృష్ణమోహన్‌లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం సెక్షన్ 4 ప్రభుత్వ ఉద్యోగుల ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం మరియు పోక్సో చట్టం సెక్షన్ 21 కింద వెంటనే క్రిమినల్ ఎఫ్ఐఆర్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని సచివాలయ అధికారులను డిమాండ్ చేశారు. ఈ తీవ్రమైన వ్యవహారంపై జాతీయ ఎస్టీ కమిషన్ ఎన్ సి ఎస్టీ ఇప్పటికే స్పందించి డైరీ నంబర్: 77835/×చీ/2026 తో అధికారిక విచారణ ప్రారంభించిందని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఐటీడీఏ ఉన్నతాధికారులపై కఠిన చర్యలు తీసుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీ సంఘాలను ఏకం చేసి పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు కోటం రాజన్నదొర, బల్లెం గంగాభవాని, శారద దేవి తదితరులు పాల్గొన్నారు.

## గుడికి తాళం వేయకుండా అందరూ సహకరించాలి

**ముప్పిడి మారయ్య**

**నల్లగొండ-సెప్టెంబర్ 21 (సత్య నిష్ఠ)**

గణేష్ భక్తులందరూ ప్రతి సంవత్సరం ముత్యాలమ్మ గుడిని ఉపయోగించుకునే వారు. ఈ సంవత్సరం మాత్రం కొంతమంది "గుడి నాది, నా అయ్య కట్టిండు" అని చెప్పుకుంటూ గుడికి తాళం వేశారు. ఇది మర్యాద కాదు.దఒకవేళ మీరే కానీ, మీ అయ్య కానీ గుడి కట్టినట్లయితే దేవుని మీద ఒట్టేసి చెప్పండి, ఆ గుడి సభ్యులందరూ గుడిని మీకే అప్పచెప్పడానికి రెడీ. లేనిచో గుడి ఎవరు కట్టింది, ఎలా నిర్మించింది నేను చెప్తాను వినండి. 1980లో గుడి స్థలం నిర్మించాము. 1984లో గుడి కట్టడం స్టార్ట్ అయింది. ఒక బొడ్రాయి పెట్టి బోనాలు వెళ్లడం స్టార్ట్ చేసాము. గుడి అడుగు బర్ని చేయడానికి మట్టి మోసిన వారు:లి పందుల మల్లయ్య, భీమనపల్లి మీసాల రాములు, ముప్పిడి మారయ్య మరియు నలుగురు కూలీలు. ఆ సమయంలో ఉన్న వారు:లి కత్తెర మల్లయ్య, బర్రె సాయిలు, బోయ ముత్తయ్య, బోయ నరసింహ, పంతంగి పాపయ్య, సండ్ల కృష్ణయ్య, వడ్లగోని నరసింహ, బొలుగురి యాదయ్య నరసింహ, ఏకురి సోమయ్య, సుక్క సాయిలు, సండ్ల మల్లయ్య, వడ్డె గోనీ నరసింహ, బద్రి మల్లయ్య, వడ్డేపల్లి



యాదయ్య. 10 సంవత్సరాల తర్వాతలి మళ్లీ గుడి కట్టాలని ప్రయత్నించగా బొడ్రాయి పీకడానికి 20,000 - 30,000 ఖర్చు అని చెప్పగా, ఔ రెడ్డి, ముక్క మూల గొల్ల పెంటయ్య బొడ్రాయి పీకిండు. పెద్ద గుడి కట్టినప్పుడు సహకరించిన వారందరూ సమాన హక్కుదారులే:లి కత్తెర మల్లయ్య, బర్రె సాయిలు, గడ్డం పోశయ్య, గడ్డం ఎల్లయ్య, కొమ్ము శ్రీరాములు, వడ్డగోని నరసింహ, వడ్డగోని అంజయ్య, బొడిగే శంకర్, సత్తయ్య, అంజయ్య, బోయ ముత్తయ్య, బోయ నరసింహ, పంతంగి పాపయ్య, సింగపంగా ముత్తయ్య, బోయ మల్లేష్, కొండూరి లక్ష్మణ్, డవల యాదయ్య, గుండె మైసయ్య, పందుల వెంకటయ్య, నల్ల యాదయ్య, వాసిరెడ్డి, బొలుగురి ఎల్లయ్య, కుర్రే ఎల్లయ్య, మేడి లింగయ్య, ఏకురి సోమయ్య, వడ్డేపల్లి యాదయ్య, మల్లం ఆగయ్య, వల్లం నరసింహ, గోపాల్ రెడ్డి, ఆకారం శంకరయ్య, బద్రి మల్లయ్య, కత్తుల నరసింహ. పెద్ద గుడి కట్టినప్పుడు మల్లం ఆగయ్య దాతగా మెటీరియల్ ఇచ్చాడు, నేను పని చేపించాను. గుడి అందరిది, దేవుడు అందరివాడు. మన గుడి సభ్యులలో నలుగురు ముగ్గురు గుడికి తాళం వేయడం సమంజసం కాదు. ముఖ్య గమనిక: మన ముత్యాలమ్మ గుడి సభ్యులలో ఎవరైనా ఇల్లు అమ్మితే, గుడి హక్కు ఇల్లు కొన్నవారికి చెందుతుంది. మానవీయ కోణంలో, ముత్యాలమ్మ గుడి సభ్యుల, గణేష్ భక్తుల, గల్లీ ప్రజలందరి సహకారంతో నేను గుడి తాళం తీయగలిగాను. సహకరించిన అందరికీ నేను మారయ్య ముప్పిడి శిరస్సు వంచి శతకోటి వందనాలు తెలుపుతున్నాను. దయచేసి మళ్లీ గుడికి తాళం వేయకుండా సహకరించాలని మరీ మరీ కోరుచున్నాను. ఈరోజు నుండి గుడి ప్రతిరోజు కడగడానికి రోజుకు రూ. 100/- చొప్పున ప్రతినెల రూ. 3000/- నేను పంపిస్తాను. మారయ్య ముప్పిడి - 9492186783.